కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 11: మహబూబ్‌నగర్ 34వ వార్డు కౌన్సిలర్ కోట్ల నర్సింహ, లాల్యానాయక్ తాండ కాత్రవత్ రాజు శనివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమ టక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆ హ్వానించా రు. కష్టపడి పని చేసేవారికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి అన్నా రు. 34వ వార్డును అభివృద్ధి చేస్తామని కాం గ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి మోసం చేసిం దని, అందుకే తిరిగి తన సొంతగూటికి వచ్చా నని కౌన్సిలర్ తెలిపారు. గతంలో మాజీ మంత్రి సహకారంతో వార్డును అభివృద్ధి చేశా నని, అనారోగ్యానికి గురైతే ప్రాణాలు కాపా డారని, ఆయనకు రుణపడి ఉంటానన్నారు.

రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలి

- బీజేపీ పాలమూరు అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్ ర్యాలీలో మాట్లాడుతున్నడీ కేఅరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, మే 11 : పార్ల మెంట్ ఎన్నికల్లో డ్రామాలు చేసి గెలుద్దామ ని రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారికి జిల్లా ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని జేజేఆర్ ఫంక్షన్‌హాల్ నుంచి క్లాక్‌టవర్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల్లో తుపాకులతో బెదిరించి, డబ్బులు పంచి గెలవాలని రేవం త్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదని దు య్యబట్టారు. పాలమూరు అభివృద్ధి కోసం డీకే అరుణకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కోరారు.

రేవంత్‌రెడ్డి జిమ్మిక్కులు నమ్మొద్దు

కోస్గి, మే 11 : రేవంత్‌రెడ్డి జిమ్మిక్కులను పాలమూరు ప్రజలు నమ్మొద్దని బీజేపీ పాల మూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. శనివారం కోస్గి పట్టణంలోని ఏబీకే ఫంక్షన్ హాల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మట్లాడారు. పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నా యకులు వచ్చి పెత్తనం చేస్తున్నా రన్నా రు. తనపై ప్రజల ఆదరణ చూసి రేవంత్‌రెడ్డి తట్టుకోలేక డీకే అరుణ పాలమూరుకు గూండాల ను తీసుకొచ్చారని ఎన్నికల కమిషనర్‌కు ఫి ర్యాదు చేయడంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు తుపాకీ డ్రా మా ఆడి ఎన్నికల్లో గెలిచారని చెప్పారు. పాలమూరు ప్రజలు గ మనించి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కో రారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రా జవర్ధన్‌రెడ్డి, నాయకులు పున్నం లాహోటీ, నాగురపల్లి ప్రతాప్ రెడ్డి, నాయకులు వెంకటే శ్, రాము, శ్రీకాంత్,బద్రి, బస్వరాజ్ తది తరులు పాల్గొన్నారు.

మాదాసీ కురుమల మద్దతు అరుణకే..

ఊట్కూర్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో మాదాసీ కురుమల మద్దతు బీజేపీ ఎంపీ అ భ్యర్థి డీకే అరుణకు ప్రకటిస్తున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కుర్వ రంజిత్‌కుమార్ అన్నారు. శనివారం మండ లకేంద్రంలో మాదాసి కురుమల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీ జేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఆశ ప్ప, శివప్ప, హన్మంతు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- దేవరకద్రఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర:గద్దెగూడెంలో మాట్లాడుతున్నఎమ్మెల్యే

దేవరకద్ర రూరల్ (చిన్నచిం తకుంట), మే 11 : కాంగ్రెస్‌తో నే అభివృద్ధి సాధ్యమని దేవరక ద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అ న్నారు. శనివారం చిన్నచింతకుం ట మండలం దమగ్నాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చ ల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. పేదల బాగోగులు చూ సేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. అర్హు లైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి చల్లాను భారీ మెజార్టీతో గెలిపిం చాలనికో రారు.

బీజేపీకి బుద్ధిచెప్పాలి..

దేవరకద్ర, మే 11 : బీజేపీకి ప్రజలు పార్ల మెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఎ మ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గదెగూడ్డెంలో ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. కులాలు, మతాల మ ధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్న దని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, మాజీ జెడ్పీ టీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు హన్మంత్ రెడ్డి, ఎండీ జాఫర్, గోపాల్ పాల్గొన్నారు.

ఓడించేందుకు కుట్ర..

మూసాపేట(అడ్డాకుల)/భూత్పూర్, మే 11 : కాంగ్రెస్ పార్టీని ఎంపీ ఎన్నికల్లో ఓడిం చాలని ప్రతిపక్ష పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. అడ్డాకుల, భూత్పూర్ మున్సిపాలిటీలో శని వారం ప్రచారం చేశారు.

ముస్లింల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్నఎమ్మెల్యేవా కిటి శ్రీహరి

ఊట్కూర్, మే 11: కాంగ్రెస్‌తోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి సాధ్య మవుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహ రి అన్నారు. హర్ ఘర్-ఏక్ ఘావ్ కా ర్యక్రమంలో భాగంగా శనివారం మం డలకేంద్రంలోని ఉర్దూ భవన్‌లో ఏ ర్పాటు చేసిన సమావేశంలో ముస్లిం మైనార్టీలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అభివృద్ధికి దేశంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటేసి భా రీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మా జీ జెడ్పీటీసీ మణెమ్మ, సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ విండో చైర్మన్ ఎల్కోటి నారాయణరె డ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Banderi Ramulamma W/o Banderi Kashanna, age 53 years, Occ: Business, R/o H.No. 1-92, Mudireddipally Village, Kosgi Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential House bearing No.2-43, constructed in residential plot admeasuring 112.5 Sq. Yrds., situated at Mudireddipally Village, Kosgi Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** Mula Chennappa House, **West:** Way, **North:** Way, **South:** C.C Road

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఎన్నికల నిబంధనలు పాటించాలి

నారాయణపేట టౌన్, మే 11: రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఏ ర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శని వారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారానికి తెరపడిం దని, ఇక నుంచి సభలు సమావేశాలు నిర్వహించరాద న్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, డబ్బు, బహుమతులు ఇచ్చినట్లు పక్కా సమాచారం ఉంటే కలెక్ట ర్ కార్యాలయంలోని కంట్రోల్ రూంకు, సీ విజిల్‌కు స మాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి ప్రక్రియలో రాజకీయ పార్టీల నాయకులను భాగస్వాము లు చేయాలనే ఆదేశాలతో ఈవీఎం రాండమైజేషన్‌తో మొదలుకొని స్ట్రాంగ్ రూంలలో ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు కేటాయించి, పోలింగ్ అనంతరం ఈవీఎంల ను మహబూబ్‌నగర్‌లోని స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచే ప్రక్రియ వరకు పారదర్శకంగా చేయడం జరుగుతుంద న్నారు. సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, డీపీఆర్‌వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కారుతోనే సంక్షేమం

ప్రచారం నిర్వహిస్తున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

- రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, మే 11 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి విజయానికి ప్రతి కార్య కర్త దోహదపడాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చి ట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మన్నె శ్రీనివా స్‌రెడ్డికి మద్దతుగా మక్తల్ మున్సిపాలిటీలోని అంబే ద్కర్ చౌరస్తా నుంచి కార్యకర్తలతో కలిసి ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ తెలంగాణ అభివృద్ధిని నిర్ణయించే ఓటు ఓటర్ల చేతిలో ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో దొంగ హామీలను ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి ఐదు నెలలవుతున్నా నెరవేర్చలేక విఫలమయ్యారని ఆరోపించారు. సీఎం పాలమూరుకు తొమ్మిదిసార్లు రావడంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి ఖాయ మన్న విషయం అర్థమవుతున్నదన్నారు. మక్తల్ బ హిరంగ సభలో కాంగ్రెస్ గెలువకపోతే చిట్టెం రా మ్మోహన్‌రెడ్డి ఇసుక అమ్ముకుంటాడని దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాం గ్రెస్ నాయకులే ఇసుక దందాకు పాల్పడుతున్నారని, ఇతరులపై బుదరజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గులాబీ జెండా ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చిందని, మన్నె శ్రీనివాస్‌రె డ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో మక్తల్ పార్లమెంట్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఎండీ సలీం, కౌన్సిలర్లు మొగులప్ప, రాములు, ఎంపీటీసీ ఆశా రెడ్డి, మహిళా నాయకురాలు లలిత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రా జుల ఆశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మారుతీగౌడ్, మాజీ సర్పంచ్ దత్తప్ప, పార్టీ మండలాధ్యక్షుడు మైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, పట్ట ణాధ్యక్షుడు చిన్న హన్మంతు, శంకర్, అన్వర్ హుస్సేన్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

చిట్టెం సమక్షంలో కాంగ్రెస్ నాయకుల చేరిక

మక్తల్ టౌన్, మే 11: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలనపై విసుగుచెందిన కాం గ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీని వదిలి స్వచ్ఛందంగా భారత రాష్ట్ర సమితిలోకి చేరుతున్నారని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండలం మద్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరా రు. వారికి గులాబీ కండువాలు కప్పి చిట్టెం భా రత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసింద న్నారు. అధికారం చేపట్టి ఐదు నెలలు గడిచినా హామీలను నెరవేర్చడంలో ఘోరంగా కాంగ్రెస్ విఫ లమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరిద్దాం

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

బాలానగర్‌లో మాట్లాడుతున్నమా జీ మంత్రి లక్ష్మారెడ్డి

రాజాపూర్, (బాలానగర్) మే 11: ఆరు గ్యారెం టీలని ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి కాంగ్రెస్ పా ర్టీని ఓటుతో తరిమేద్దామని మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్లలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్నెను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



దోండ్లపల్లిలోప్రజలతో మాట్లాడుతున్నఅభి మన్యురెడ్డి

ఊట్కూరు : ప్రచారంని ర్వహిస్తున్న బీఆర్ఎస్‌నా యకులు

కోడూరులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌నా యకులు

రాజాపూర్, మే 11: బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం లోని అన్నివర్గాల పేదలు అభివృద్ధి చెందుతారని ఎం పీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. శనివారం మండలం లోని దోండ్లపల్లి, కుత్బేపల్లి, చొక్కంపేట, రాఘవపూ ర్, కొర్రతండాలో ఉపాధి హామీ కూలీల తో మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి మరోసారి ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే మండలంలోని తిర్మలాపూర్, ఖానాపూర్, చెన్నవెల్లి, రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, గుండ్లపొట్లపల్లి, ఈద్గాన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నెకు మద్ద తుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, యూత్‌విం గ్ మండల అధ్య క్షుడు వెంకటేశ్, బచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సే వ్యానా యక్, కృష్ణయ్య, ముస్తాఫా, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో..

పాలమూరు, మే 11: మండలంలోని కోడూరు గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం కొనసాగించా రు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సింహులు, సింగిల్ విండో డై రెక్టర్ కృష్ణయ్యగౌడ్, మన్యంకొండ దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు చిన్నయ్యగౌడ్, నాయకులు కేశవులు గౌడ్, కుర్మయ్య, శ్రీనివాస్, శేఖర్, సురేందర్ గౌడ్, రాములు గౌడ్ పాల్గొన్నారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ మహబూబ్‌నగర్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గె లుపు తథ్యమని మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, నాయకులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మన్నె శేఖర్ అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిం చబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఆనంద్‌రె డ్డి, శివారెడ్డి, తరుణ్, హన్మంతు, రాజు పాల్గొన్నారు.

మన్నె గెలుపు.. అభివృద్ధికి మలుపు

నారాయణపేట రూరల్, మే 11: పార్లమెంట్ ఎ న్నికల సందర్భంగా కొన్ని రోజులుగా ముమ్మరంగా కొనసాగిన ప్రచారం శనివారం సాయంత్రం తో ము గిసింది. పేట మండలంలోని బండగొండ, బోయిన్ పల్లి, ఊటకుంటతండా, కోటకొండ, సింగారం, అప్పిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, జిలాల్‌పూర్, కొల్లంపల్లి, జాజాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అడ్డాకుల, మూసాపేటలో..

మూసాపేట(అడ్డాకుల), మే 11 : అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రా మాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివా రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో అడ్డాకుల జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, మే 11 : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం..

దేవరకద్ర రూరల్(కొకుంట్ల), మే 11 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా కొ కుంట్ల, చిన్నచింతకుంట మండలంలోని నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గెలుపే లక్ష్యంగా..

జడ్చర్ల, మే 11: మండలంలో బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు శనివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మన్నెశ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను కోరారు. మున్సిపాలిటీలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగు తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నపల్లిలో మాజీ ఉపసర్పంచులు శ్రీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, మే 11: మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం ఊపందు కున్నది. అమ్మాపూర్, నవాబ్‌పేట, లోకిరేవు, లింగం పల్లి, కొల్లూరు, పోమాల, రుద్రారం, కాకర్లపహాడ్, కారుకొండ, కొండాపూర్, దాయపంతులపల్లి, ఇప్ప టూర్, కూచూర్ తదితర గ్రామాల్లో నాయకులు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పం చులు సత్యం, గోపాల్‌గౌడ్, సొజన్యరఘు, యా దయ్య, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, యాదయ్య, మెండె శ్రీను, రఘుగౌడ్, కృష్ణగౌడ్, జై పాల్‌రెడ్డి, నర్సింహులు, తిరుపతయ్య, రవి తది తరులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, మే 11 : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా శని వారం మండల కేంద్రంతో పాటు హిందుపూర్, గుడెబల్లూర్, ముడుమాల, చేగుంటలో నాయకుల తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్య క్రమంలో శివరాజ్‌పాటిల్, మోనేశ్, శివప్ప,అమరేశ్, శంకర్‌నాయక్, కృష్ణ, చెన్నయ్యగౌడ్, కృష్ణ, సంతోశ్, సురేశ్, శివప్ప, వెంకటేశ్, తిమ్మప్ప పాల్గొన్నారు.

మెజార్టీ రాకపోతే రాజీనామాకు రేవంత్ సిద్ధమా?

- కొడంగల్ ఎన్నికల ఇన్‌చార్జి, శాట్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి

మాట్లాడుతున్నవెం కటేశ్వర్‌రెడ్డి

కోస్గి, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాకపోతే సీఎం పద వికి రాజీనామా చేస్తారా అని కొడంగల్ ఎన్నికల ఇన్ చార్జి, శాట్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి సవాల్ విసి రారు. శనివారం కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు హయాంలోనే కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా అభివృద్ధికి నోచుకున్నదన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డి తన సొంత ఇమేజ్‌ను పెంచుకు నేందుకు కృషి చేశారని అన్నారు. కేసీఆర్ సర్కారు లేకపోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మెజార్టీ రావడం ఖాయమన్నారు. గ్రామాల్లో తమ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. రేవంత్‌ను సీఎం నుంచి తప్పించేందుకు సొంతపార్టీ నాయకులే కుట్ర చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ, కౌన్సి లర్ జనార్దన్‌రెడ్డి, నాయకులు వెంకట్ నర్సింహులు, మాధవ్ రెడ్డి, డీ.కే రాములు, సుభాష్, నీలప్ప, అనంతయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

హస్తానికి ఓటేస్తే అభివృద్ధి శూన్యం

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అమిస్తాపూర్‌లో మాట్లాడుతున్నమా జీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, మే 11 : ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించక పోతే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగిపోతాయని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం భూత్పూర్ మున్సిపాలిటీలో మన్నెకు మద్దతుగా రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కర్వెన ప్రాజెక్టు పనులు ఆపారని.. మిగతా పనులు కూడా నిలిపేస్తారని వివరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అబద్ధపు హామీలేన న్నారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. సబండ వర్గాల అభివృద్ధికి కృషిచేసిన కేసీఆర్‌ను ఆదరించాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భ యంగా తమ ఓటును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధి కారి రవినాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సాయంత్రంతో ప్రచారం ముగిసిందని, 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. అలాగే కలెక్టరేట్‌లో కేంద్ర సాధారణ ఎన్నికల సంఘం పరిశీ లకుడు షెవాంగ్‌గ్యాచో భూటియా సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి రవి నాయక్‌తో కలిసి తనిఖీ చేశారు.

ఎన్నికల నేపథ్యంలో భారీ బందోబస్తు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 11 : రేపు నిర్వహించనున్న పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ ఎంపీ ఎన్నికల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శనివారం వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలతో కవాతును సీఐ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

దేవరకద్ర, మే 11 : మహబూబ్‌నగర్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని ఎస్పీ హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చౌదర్‌పల్లి సమీపంలోని స్పిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఎఫ్ పోలీస్ సిబ్బం దికి ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్ర మంలో భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై నాగన్న పాల్గొన్నారు.

జడ్చర్లలో పోలీసు బలగాల ఫ్లాగ్‌మార్చ్

జడ్చర్ల టౌన్, మే 11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ